## మాసబ్ చెరువు పరిరక్షణకు

# కట్టుబడిఉన్నాం

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి.

-బఫర్ జోన్ లో ఉన్న తాజ్ హొటల్ పై చర్యలు తీసుకోవాలి.
-విచారణ చేసి చర్యలు తీసుకోండి కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే.
-ఎమ్మెల్యే ను అభినందించిన పరిరక్షణ సమితి సభ్యులు



తుర్కయంజాల్ -సూర్య టుడే:తుర్క యంజాల్ రెవెన్యూ సర్వే నంబర్ 205లో అక్రమం గా డంప్ చేసిన మట్టినితొలగించాలనిమాసబ్ చెరువు పరి రక్షణ సమితి అధ్యక్షులు బచ్చిగళ్ల రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. సర్వే నెంబర్137 శిఖం భూమిలో డంప్ చేసిన మట్టిని తొలగించాలని ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రశ్నించిన వెంటనే ప్రభుత్వం దిగివచ్చి చర్యలు ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు.వినాయకుడి నిమజ్జనాల సమయంలోని వ్యర్థాలను తొలగించాలని,అదేవిధంగా మాస్కత్ ఎదురుగ నిర్మించిన తాజ్ హొటల్ బఫర్ జోన్ లో ఉందని దానిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే
వ్యర్థాలను వెంటనే తొలగించి, తాజ్ హొటల్ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అమరేందర్ రెడ్డిని ఆదేశించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మాసబ్ చెరువు పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చెరువు పరిరక్షణ సమితి సభ్యులు కొంతం యాదిరెడ్డి,బొక్క వంశీదర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,భాస్కర్, దర్శన్, సునీల్, జంగయ్య గౌడ్,ఆశీర్వాదం, శ్యామల తదితరులు పాల్గొన్నారు